పోటెత్తిన అభిమానం



కైకలూరులో ల్యాండ్ అవుతున్న హెలీకాప్టర్



చంటి బిడ్డలతో వచ్చిన మహిళలు



కుటుంబంతో సహా జగన్ సభకు వస్తున్న వ్యక్తి

- మార్మోగిన జగన్నినాదం
- ఉత్సాహంగా హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- చంటి బిడ్డలతో సభకు వచ్చిన మహిళలు
- కైకలూరు వైఎస్సార్ సీపీ నేతల్లో ఆనందం

కైకలూరు: కైకలూరులో శనివారం నిర్వహించిన సీఎం సిద్ధం సభకు వేలాది మంది జనం పామర్రు–దిగమర్రు జాతీయ రహదారిలో కనిపించారు. కైకలూరు రాజకీయ చరిత్రలో ఓ పార్టీ సభకు ఇంత మంది రావడం ఇదే ప్రథమం. ఇప్పటికే ప్రత్యర్థి పార్టీలకు సిద్ధం సభకు హాజరైన జనసందోహాన్ని చూసి గుబులు పట్టుకుంది. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఇటీవల ప్రచార పర్యాటనలో వడదెబ్బ తగిలి విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగొచ్చారు. ఆరోగ్యం సహకరించకపోయినా మండుటెండలో సభ ముగిసే వరకూ సీఎం పక్కనే నిలుచున్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారులు వినయ్, శ్యామ్ మొత్తం ఏర్పాట్ల బాధ్యతను తీసుకున్నారు. సభకు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మజ్జిగ, మంచినీరు ఏర్పాటు చేశారు. ప్రధానంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీఎం జగన్, ఎమ్మెల్యే డీఎన్నార్‌పై అభిమానంతో మహిళలు చిందులు తొక్కారు. సభ ప్రాంగణంలో సమీపంలోని సీహెచ్‌సీ సైతం అభిమానులతో నిండిపోయింది. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి అన్ని వర్గాలకు చెందిన మహిళలు, పురుషులు, యువకులు అందరూ తరలివచ్చారు. కొంత మంది తమ కుటుంబానికి మేలు చేసిన జగన్‌ను చూడాలని భార్య, పిల్లలతో సహా కదలి వచ్చారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సభా ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.



సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

కార్యకర్తల్లో ఫుల్ జోష్..

సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వం శనివారం 6 గంటలకు ముగిసింది. సోమవారం పోలింగ్ జరగనుంది. ఇటువంటి తరుణంలో చివరి గడియాల్లో వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రసంగం నాయకులు, కార్యకర్తల్లో ఫుల్ జోష్ నింపింది. యువకులు జగన్‌కు జై అంటూ నినదించారు. అనేక మంది యువతులు సైతం జగన్‌ను చూడగానే కేరింతలు కొట్టారు. జగన్‌ను దగ్గరగా చూసేందుకు పోటీ పడ్డారు.



సభకు వచ్చిన వీరాభిమాని



సభ వద్ద జగన్ మాస్క్‌తో బాలుడు

హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం..



హెలీప్యాడ్ వద్ద జగన్‌తో డీఎన్నార్ కుమారుడు శ్యామ్, ఎమ్మెల్సీ జయమంగళ

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్థానిక భాష్యం స్కూల్ సమీప గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో హెలీకాప్టర్ ద్వారా వచ్చారు. ఆయనను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు దూలం శ్యామ్ ఫణికుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముంగర నరసింహారావు, ఉభయగోదావరి జిల్లాల పార్టీ ఎన్నికల సమన్వయ కర్త బీవీ రావు, ఎంపీపీ అడవి కృష్ణ, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఘంటా సంధ్య, ముదినేపల్లి జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు తదితరులు సీఎం జగన్‌కు స్వాగతం పలికారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, నియోజకవర్గం నాలుగు మండాలకు చెందిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎన్నార్ కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం



దానిగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డీఎన్నార్ కోడలు శ్రీఅనుపమ



వైఎస్సార్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న డీఎన్నార్ కోడలు స్వాతి

కై కలూరు: సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుటుంబ సభ్యులు విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరా కుమారి, కోడళ్లు శ్రీఅనుపమ, స్వాతి కైకలూరులోని కరకట్ట, వైఎస్సార్ నగర్, దానగూడెం, కైకలూరు 9, 10,11 వార్డుల్లో ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న నిర్వహించనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్‌ను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలన మళ్లీ కావాలంటే గెలిపించండి

గుడివాడ టౌన్: భగవంతుని దీవెనలు, గుడివాడ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఐదవ సారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నిక అవుతానని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. గత 45 రోజులుగా గుడివాడ నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రజల మధ్య ఉంటూ వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలంటూ ప్రచారం చేశారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గుడివాడ పట్టణంలోని అన్ని వార్డులు, నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు మండలాల్లో ఆయన గడప గడపకు తిరిగారు. చంద్రబాబు నా యుడు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కు లం, మతం, ప్రాంతం, పార్టీ పట్టింపులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ పథకాలు అందజేసి జగన్ మోహన్‌రెడ్డి పాలనను గుర్తుంచుకోవాలన్నారు. గత ఎన్నికలలో తాను చెప్పిన హామీలన్నీ నెరవేర్చానని, తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని అడిగిన గొప్ప నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన పాలన మరొకసారి కావాలంటే వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. 2014 ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో అలివికాని హామీలను ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మళ్లీ అలివికాని హామీలతో ప్రజల ముందుకు వస్తుందని, వారి తప్పుడు హామీలు నమ్మి మోసపోవద్దని కొడాలి నాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గుడివాడ ప్రజలు తనకు పట్టం కడుతున్నారని కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు.



నానికి హారతి ఇస్తున్న మహిళలు

ఓటమి భయంతో వణికిపోతున్న కూటమి

గుడివాడ టౌన్: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఓటమి భయంతో వణికిపోతోందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసముంచి తిరిగి పట్టం కడుతున్నారని అన్నారు. దీంతో భయం పట్టుకున్న ఉమ్మడి కూటమి అబద్ధపు ప్రచారానికి తెరలేపిందన్నారు. ల్యాండ్ టైట్లింగ్ విధానం వలన సామాన్య రైతు లాభపడతారని, భూ బకాసురుల బండారం బయటపడుతుందనే భయంతో ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నీతిఆయోగ్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలను విధివిధానాలు తయారు చేయాలని ఆదేశించారన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రక్రియ ప్రారంభించారన్నారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆమోదించిన అనంతరం దీనిని రాష్ట్రంలో అమలు చేస్తామని కేంద్రానికి స్పష్టం చేసిందన్నారు. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా గుడివాడలో కొడాలి నాని గెలవడం, జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎవరూ అడ్డుకోలేరన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పార్టీ నాయకులు అల్లం రామ్మోహనరావు, కె.ఆంజనేయ ప్రసాదు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బ్యాంకు ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

గుడ్లవల్లేరు: బ్యాంకు ఉద్యోగుల సంక్షేమమే తమ సంఘ ధ్యేయమని కెనరా బ్యాంకు ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు సీహెచ్.అభయాంజనేయ స్వామి అన్నారు. కెనరాబ్యాంకు ఉద్యోగుల సంఘం ఏర్పడి 73 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అంగలూరు కెనరా బ్యాంకులో శనివారం మేనేజర్ కె.విజయ్‌కుమార్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఖాతాదారులకు స్వీట్లు, కేకులు పంచిపెట్టారు. సంఘ నాయకులు సత్యనారాయణ, కిరణ్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

'రామరాజ్యంలా జగన్ పాలన'



గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీ పెడన అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఉప్పాల రామును తన పార్టీ కార్యాలయంలో శనివారం సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ స్టేట్ మాజీ కన్వీనర్ చిత్తర్వు నాగేశ్వరరావు కలిశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనతో రామరాజ్యాన్ని ప్రజలు చూస్తున్నారని ఆయన చెప్పారు. ఆ పాలనతోనే ప్రజలు మరొక సారి వై.ఎస్.జగనే ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తున్నారని చిత్తర్వు పేర్కొన్నారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు ఉన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రంగా రంగాపురం

ముదినేపల్లి రూరల్: పెయ్యేరు శివారు రంగాపురం పోలింగ్ కేంద్రం– 63ను మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ కేంద్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది పోలింగ్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ కేంద్రాన్ని స్వాగత ద్వారాలు మామిడి తోరణాలు, రంగురంగు కాగితాలతో అందంగా తీర్చిదిద్ది పోలింగ్‌కు సిద్ధం చేయనున్నట్లు తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమార్ తెలిపారు. ఈ కేంద్రంలో మొత్తం 1,150 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు.



క్లుప్తంగా

బ్యాంకు ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

గుడ్లవల్లేరు: బ్యాంకు ఉద్యోగుల సంక్షేమమే తమ సంఘ ధ్యేయమని కెనరా బ్యాంకు ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు సీహెచ్.అభయాంజనేయస్వామి అన్నారు. కెనరాబ్యాంకు ఉద్యోగుల సంఘం ఏర్పడి 73 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అంగలూరు కెనరా బ్యాంకులో శనివారం మేనేజర్ కె.విజయ్‌కుమార్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఖాతాదారులకు స్వీట్లు, కేకులు పంచిపెట్టారు. సంఘ నాయకులు సత్యనారాయణ, కిరణ్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

'రామరాజ్యంలా జగన్ పాలన'



గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీ పెడన అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఉప్పాల రామును తన పార్టీ కార్యాలయంలో శనివారం సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ స్టేట్ మాజీ కన్వీనర్ చిత్తర్వు నాగేశ్వరరావు కలిశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనతో రామరాజ్యాన్ని ప్రజలు చూస్తున్నారని ఆయన చెప్పారు. ఆ పాలనతోనే ప్రజలు మరొక సారి వై.ఎస్.జగనే ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తున్నారని చిత్తర్వు పేర్కొన్నారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు ఉన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రంగా రంగాపురం

ముదినేపల్లి రూరల్: పెయ్యేరు శివారు రంగాపురం పోలింగ్ కేంద్రం– 63ను మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ కేంద్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది పోలింగ్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ కేంద్రాన్ని స్వాగత ద్వారాలు మామిడి తోరణాలు, రంగురంగు కాగితాలతో అందంగా తీర్చిదిద్ది పోలింగ్‌కు సిద్ధం చేయనున్నట్లు తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమార్ తెలిపారు. ఈ కేంద్రంలో మొత్తం 1,150 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు.

పామర్రులో వైఎస్సార్ సీపీ బైక్ ర్యాలీ



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌కుమార్



బైక్ ర్యాలీలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

- పామర్రు పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ
- అడుగడుగునా ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌కుమార్‌కి హారతులిచ్చిన మహిళలు

పామర్రు: పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ శ్రేణులతో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభించిన భారీ బైక్ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బైక్‌లు, కార్లు, ట్రాక్టర్లతో భారీగా ర్యాలీలో పాల్గొన్నారున. స్థానిక కార్యాలయం వద్ద మహిళలు ఎమ్మెల్యేకు హారతి ఇచ్చిన అనంతరం బైక్‌ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పార్టీ కార్యాలయం నుంచి నాలుగురోడ్ల కూడలికి చేరింది. అక్కడి నుంచి చల్లపల్లిరోడ్డు, కోటిరెడ్డిపేట, బస్టాండ్ సెంటర్, విజయవాడ రోడ్డు, గాంధీ నగరం, కూడలి నుంచి గఫార్ సెంటర్, తోట, 14వ వార్డులో, శివాలయం బజారు, జిల్లా గ్రంథాలయం రోడ్డు, గుడివాడరోడ్డు మీదుగా ర్యాలీ స్థానిక కూడలి వద్దకు చేరుకున్నది. ఈ బైక్ ర్యాలీలో మహిళలు సైతం పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు దారి పొడవుగా పూల జల్లుతూ జై జగన్ నినాదంలో హోరెత్తించారు. పార్టీ శ్రేణులు దారిపొడవునా రంగురంగుల కాగితాలతో స్వాగతం పలికారు. పార్టీ జెండాలు చేత బూని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. డప్పు కళాకారులు పార్టీ పాటలను ఆలపిస్తూ స్టెప్పులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేశారని అన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శనీయం అయ్యాయన్నారు. ఈఎన్నికలలో ఎమ్మెల్యేగా తనకు, మచిలీపట్నం పార్లమెంట్‌కు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్‌ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, కేఎస్.మల్లేశ్వరరావు, మహేష్, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

పమిడిముక్కల: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత కోరారు. చంద్రబాబు కూటమికి ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిపివేస్తారన్నారు. మండలంలోని కృష్ణాపురం ఎస్సీ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోను వివరించి ఓట్లు అభ్యర్థించారు. పేదల బతుకులు బాగుపడాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌లను మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఆర్ఐ కూచిభొట్ల కిరణ్, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, పార్టీ నాయకులు యార్లగడ్డ శివ, పాస్టర్ కొండవీటి బాబు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత

పథకాలను అడ్డుకుంటున్న బాబు



గుడ్లవల్లేరు: పేద ప్రజలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేసి చంద్రబాబు మోకాలడ్డుతున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జాన్‌బెన్నీ లింగం ఆరోపించారు. గుడ్లవల్లేరు, కౌతవరంలో శనివారం ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గుడివాడ అసెంబ్లీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)కి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేయాలని ఆయన కోరారు. పాస్టర్లు ముత్యాల జయరాజు, ఇమ్మానియేలు, ప్రభాకర్, రంగాప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

పథకాలు కావాలంటే వైఎస్సార్ సీపీ గెలవాలి

ముదినేపల్లి రూరల్: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రజా ఆశీర్వాదయాత్ర పేరుతో గ్రామాలన్నీ చుట్టేసి ప్రజలను వ్యక్తిగతంగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. డీఎన్నార్ చిన్న కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ నియోజకవర్గ మండలస్థాయి నేతలు ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ తిరిగి ఉధృతంగా ప్రచారం చేశారు. నవరత్న పథకాలు కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని పేర్కొన్నారు. ఓటర్లలో పార్టీపై మరింత సానుకూలత వాతావరణం ఏర్పడిందని వారు చెప్పారు. సోమవారం పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.

సీఎం జగన్ వెంటే దళితులు

గుడివాడ టౌన్: దళితులు, దళిత క్రైస్తవులు వైఎస్సార్ సీపీకే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కేజే విక్టర్ పాల్ అన్నారు. శనివారం స్థానిక వర్లవీధిలోని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ పట్టణ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని క్రైస్తవ కుటుంబ సభ్యులు ఏక కంఠంతో జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నారన్నారు. క్రైస్తవులు, దళితులు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ని, ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును తెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజ్జి కృపారావు, కొదమల ఎలైజా, మైలవరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పదేళ్ల నుంచి చదివిన పూర్వ విద్యార్థులు తమకు విద్యను అందించిన అధ్యాపకులను సన్మానించారు. వివిధ ప్రాంతాల నుంచి స్థానికంగా విద్యను అభ్యసించిన విద్యార్థులు ఇన్నేళ్ల తర్వాత ఎదురై రోజంతా ఆట పాటలతో గడిపి ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, అధ్యాపకులు డాక్టర్ ఎస్‌కే అమీనాబీ, డాక్టర్ పి.రవీష, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ బి.మోహన్‌గాంధి, డాక్టర్ బాలకృష్ణ, బి.సత్యశ్రీ, టి.శ్రావణి, వి.ఎల్.వినోద్‌కుమార్, కె.పరిమళ, డాక్టర్ వి.రజని పాల్గొన్నారు.

జగన్ పాలన మళ్లీ కావాలంటే గెలిపించండి



నానికి హారతి ఇస్తున్న మహిళలు

గుడివాడ టౌన్: భగవంతుని దీవెనలు, గుడివాడ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఐదవ సారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నిక అవుతానని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. గత 45 రోజులుగా గుడివాడ నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రజల మధ్య ఉంటూ వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలంటూ ప్రచారం చేశారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గుడివాడ పట్టణంలోని అన్ని వార్డులు, నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు మండలాల్లో ఆయన గడప గడపకు తిరిగారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కులం, మతం, ప్రాంతం, పార్టీ పట్టింపులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ పథకాలు అందజేసి జగన్ మోహన్‌రెడ్డి పాలనను గుర్తుంచుకోవాలన్నారు. గత ఎన్నికలలో తాను చెప్పిన హామీలన్నీ నెరవేర్చానని, తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని అడిగిన గొప్ప నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన పాలన మరొకసారి కావాలంటే వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. 2014 ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో అలివికాని హామీలను ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మళ్లీ అలివికాని హామీలతో ప్రజల ముందుకు వస్తుందని, వారి తప్పుడు హామీలు నమ్మి మోసపోవద్దని కొడాలి నాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గుడివాడ ప్రజలు తనకు పట్టం కడుతున్నారని కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు.

కొడాలి నాని విజయం ఖాయం

గుడివాడ ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) మరోసారి విజయం సాధించడం ఖాయమని మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణి పేర్కొన్నారు. మండలంలోని లింగవరం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నానికి మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ తమ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కొడాలి నాని, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావులను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిక కావాలని, ప్రజలందరూ సీఎంకు మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగవరంలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్

ఓటమి భయంతో వణికిపోతున్న కూటమి

వైఎస్సార్ సీపీ నేతలు

గుడివాడ టౌన్: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఓటమి భయంతో వణికిపోతోందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసముంచి తిరిగి పట్టం కడుతున్నారని అన్నారు. దీంతో భయం పట్టుకున్న ఉమ్మడి కూటమి అబద్ధపు ప్రచారానికి తెరలేపిందన్నారు. ల్యాండ్ టైట్లింగ్ విధానం వలన సామాన్య రైతు లాభపడతారని, భూ బకాసురుల బండారం బయటపడుతుందనే భయంతో ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నీతిఆయోగ్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలను విధివిధానాలు తయారు చేయాలని ఆదేశించారన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రక్రియ ప్రారంభించారన్నారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆమోదించిన అనంతరం దీనిని రాష్ట్రంలో అమలు చేస్తామని కేంద్రానికి స్పష్టం చేసిందన్నారు. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా గుడివాడలో కొడాలి నాని గెలవడం, జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎవరూ అడ్డుకోలేరన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పార్టీ నాయకులు అల్లం రామ్మోహనరావు, కె.ఆంజనేయ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు